ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

వీసీలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, జూలై 30: పోలీస్ సిబ్బంది డయల్ 100, 112 నంబర్లకు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డయల్ 100, 112 కాల్స్‌పై స్పందన, జిల్లా అధికారులు, సిబ్బంది పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫోన్ కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ నిరంతరం గస్తీలో ఉండాలని సూచించారు. స్కూళ్లు, కాలేజీలు, బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే ప్రాంతాలను ఎస్‌హెచ్‌వోలు తప్పనిసరిగా సందర్శించాలని ఎస్పీ ఆదేశించారు. త్వరగా ఘటనా స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు.

కృతజ్ఞతలు తెలుపుతున్న కాకతీయ ఆటో యూనియన్ డ్రైవర్లు

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి ఆటో డ్రైవర్ల కృతజ్ఞతలు

గణపురం, జూలై 30 : ఆటో డ్రైవర్ల జీవన విధానంపై అసెంబ్లీలో మాట్లాడిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మంగళవారం కాకతీయ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంతో పాటు నెలకు రూ.10వేలు వేతనం ఇవ్వాలని, డ్రైవర్లు, ఓనర్లు ఈఎంఐ కట్టలేకపోతున్నారని, వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని సభ దృష్టికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమను ఆర్థికంగా ఆదుకోవాలని డ్రైవర్లు కోరారు. కార్యక్రమంలో కాకతీయ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సంపత్, వైస్ ప్రెసిడెంట్ మోషా, సభ్యులు హసన్, గోపి, వెంకట్, అశోక్, ప్రవీణ్, రెబ్బ రమేశ్, గండి స్వామి, ఖలీల్, జానయ్య, రమణ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీలకు న్యాయం చేయాలని ధర్నా

ప్లకార్డు ప్రదర్శిస్తున్న దివ్యాంగుడు

ములుగు రూరల్/ భూపాలపల్లి రూరల్, జూలై 30 : ఎన్నికల ముందుకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ములుగు, భూపాలపల్లి కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా చేశారు. బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ఓబీసీ మోర్చా ఇరు జిల్లాల అధ్యక్షులు దండిగ వెంకటేశ్వర్లు, దొంగల రాజేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారెంటీల పేరుతో 66 అబద్దాలు చెప్పి గద్దెనెక్కారని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ 42శాతం పెంచి ఎన్నికలకు వెళ్లాలనని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేశ్, ఉపాధ్యక్షుడు భూక్యా జవహర్‌లాల్, జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, వేముల రాజు, కంబాల రాజయ్య, బట్టు రవి, గుండా సురేశ్, మాచనవేని రవీందర్, నాంపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాకాసి గుహలను సందర్శించిన ఫోక్ సింగర్

తాడ్వాయి, జూలై 30 : మండలంలోని దామనవాయి గ్రామ సమీపంలోని సూర గొండ్య గుట్టమీద ఉన్న రాకాసి గుహలు(ఆదిమానవ సమాదులు)లను మంగళవారం ప్రముఖ ఫోక్ సింగర్ ప్రశాంత్‌కుమార్ సందర్శించారు. స్థానిక యువకులు కార్తీక్, శ్రీహరి, ప్రశాంత్‌తో పాటు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రోహిత్ ఆదిమానవుల సమాదుల గురించి వివరించారు. ప్రకృతి అందాల నడుమ ఎంతో అద్భుతంగా రాకాసి గుహలు ఉన్నాయని, వీటిని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. తమ తదుపరి పాటల చిత్రీకరణకు ఇక్కడే ప్లాన్ చేస్తామని తెలిపారు.

పట్టు పురుగుల పెంపకం క్షేత్రాల పరిశీలన

మహదేవపూర్, జూలై 30 : మండల కేంద్రంలోని పట్టు పురుగుల పెంపకం క్షేత్రాలను సెరికల్చర్ మండల అధికారి సమ్మయ్య మంగళవారం పరిశీలించారు. పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అలాగే సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ యేడాది మొదటి పంటకు మండల కేంద్రానికి చెందిన 24 మంది రైతులకు ఒక్కొక్కరికి 200 గుడ్ల చొప్పున మొత్తం 4,800 అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, No. 16121735P, Rank: Nk, Name: **AAKARAPU SHYAM,** Unit: 21 Engr Regt, S/o **AAKARAPU SATHYANARAYANA,** Residing at H.No. 3-97, Vill & PO: Ashoknagar, Taluk: Khanapur, Dist: Warangal, State: Telangana, PIN-506132 today camp at Leh Ladak, have changed my son name from **AAKARAPU SHREYANASH** to **AAKARAPU SHREYANSH** and will remain "so" in all further records.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

2న ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, జూలై 30 : ఆగస్టు 2న భూపాలపల్లి భవిత సెంటర్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న 18 ఏండ్ల లోపు దివ్యాంగులు హాజరుకావాలన్నారు. బెంగుళూరు (ఏఎల్ఐఎంసీవో) సంస్థ నుంచి డాక్టర్లు వచ్చి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఫొటోలు, వైకల్య, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తీసుకొని రావాలని సూచించారు. జిల్లాలో ఫిబ్రవరి -2024లో నిర్వహించిన డ్రాయింగ్‌లో లోయర్, హైయ్యర్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు డీఈవో కార్యాలయంలోని పరీక్షల విభాగంలో సంప్రదించి మెమోలు పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

108లో ప్రసవం

వెంకటాపురం(నూగూరు), జూలై 30 : మండల కేంద్రంలోని మహాలక్ష్మి వీధికి చెందిన తాటి రమాదేవి 108లో మంగళవారం ప్రసవించింది. పురిటి నొప్పులతో బాధపడుతుండగా కటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. రమాదేవిని వైద్యశాలకు తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో ఈటీఎం, పైలెట్లు ప్రవీణ్‌కుమార్, కృష్ణ పురుడు పోశారు. తల్లీబిడ్డను దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి

- కలెక్టర్లు దివాకర, రాహుల్‌శర్మ
- ములుగులో 6,738 మందికి 67.62 కోట్లు, భూపాలపల్లిలో 8,754 మందికి రూ.95 కోట్ల మాఫీ

రుణమాఫీ చెక్కును విడుదల చేస్తున్న ములుగు కలెక్టర్ దివాకర, అధికారులు, రైతులు

భూపాలపల్లి రూరల్ : కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్, జూలై 30 : ప్రతి రైతుకూ రుణమాఫీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం మంత్రులు, మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి రెండో విడుత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో రైతులతో కలిసి కలెక్టర్లు వీక్షించారు. ములుగు జిల్లాలో 6,738 మందికి రూ.67,62,78,851, భూపాలపల్లి జిల్లాలో 8,754 మంది రైతులకు 95,95,47,866 రుణమాఫీ చెక్కులను రైతులతో కలిసి విడుదల చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ములుగు కలెక్టర్ మాట్లాడుతూ మొదటి, రెండో విడుతల్లో జిల్లాలో 19,644 మంది రైతులకు రూ.137 కోట్ల రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. వచ్చే వారం రోజుల్లో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి రూ.2లక్షల వరకు మాఫీ అవుతుందన్నారు. రైతు కుటుంబానికి రూ.2లక్షల కంటే అధికంగా రుణం ఉంటే కుటుంబంలోని మహిళ పేరుపై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని చెప్పారు. రుణమాఫీపై ఫిర్యాదుల పరిష్కారానికి మండలాల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాఫీ కాని రైతులు ఏఈవోలను సంప్రదించి వారి ద్వారా బ్యాంకులకు వెళ్లాలని, అయినా పరిష్కారం కాకుంటే డీసీవోను కలవాలన్నారు. అక్కడా సమస్య పరిష్కరించకపోతే తనను నేరుగా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. భూపాలపల్లి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడుతలో 16,502 మందికి రూ.85,00,12,230, రెండో విడుతలో 8,754 మంది రైతులకు రూ.95,95,47,866 మాఫీ అయినట్లు తెలిపారు. రుణమాఫీ జరిగిన రైతులు బ్యాంకులకు ఎలాంటి బకాయిలు లేవని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పంట రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన రైతులకు రుణమాఫీ ప్రక్రియ నిధులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సహకార సంఘాల సీఈవోలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేశారు. కార్యక్రమాల్లో భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఏవోలు విజయ్‌చంద్ర, విజయభాస్కర్, లీడ్ బీఎం రాజ్‌కుమార్, ములుగు డీసీవో సర్దార్ సింగ్, భూపాలపల్లి ఎల్డీఎం తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, సీఈవోలు, బ్యాంక్ బీఎంలు, కిసాన్ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ శబరీశ్

ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

ములుగు ఎస్పీ డాక్టర్ శబరీశ్ ■ వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

వెంకటాపూర్, జూలై 30 : స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని ఎస్పీ డాక్టర్ శబరీశ్ అన్నారు. మంగళవారం ఆయన వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గంజాయి సరఫరాను అడ్డుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు సత్వరమే స్పందించాలని అన్నారు. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే వారికి రసీదు ఇవ్వాలన్నారు. ఎఫ్ఐఆర్‌లను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరగుతుందనే విధంగా పని చేయాలన్నారు. స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల వివరాలు, సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై సతీశ్, సిబ్బంది ఉన్నారు.

డీడబ్ల్యూవోగా చిన్నయ్య బాధ్యతల స్వీకరణ

కృష్ణకాలనీ, జూలై 30 : డీడబ్ల్యూవోగా మంగళవారం కే చిన్నయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసి నాగేశ్వర్‌రావు బదిలీపై వెళ్లగా, సీడీపీవో అవంతికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం పూర్తిస్థాయి డీడబ్ల్యూవోగా చిన్నయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేయడంతో బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి బొకే అందజేశారు. సీడీపీవో అవంతి, కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

కలెక్టరేట్ ఏవోగా ఖాజా మొయినుద్దీన్..

జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏవో)గా మంగళవారం ఎండీ ఖాజా మొయినుద్దీన్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన మహేష్‌బాబు ములుగు ఏవోగా బదిలీ కావడంతో మొయినుద్దీన్‌ను నియమించారు.

ఎస్సైని కలిసిన మండల నాయకులు

గణపురం, జూలై 30 : ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన రేఖ అశోక్‌ను మంగళవారం మండలంలోని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేయాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పేరాల దేవేందర్‌రావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

38 మొబైల్ ఫోన్ల అప్పగింత

భూపాలపల్లి రూరల్, జూలై 30: భూపాలపల్లి సబ్ డివిజన్‌లోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల ఫోన్లు పోగొట్టుకున్న 38 మంది బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించినట్లు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఎస్పీ కిరణ్ ఆదేశాల మేరకు సీఆర్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో నమోదైన ఫోన్లను స్పెషల్ డ్రైవ్ ద్వారా కనుగొని రికవరీ చేసి 38 మంది బాధితులకు అప్పగించినట్లు చెప్పారు. సీఐలు నరేశ్ కుమార్, మల్లేష్, డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

పంచపంపుల గ్రామంలో పోలీసుల తనిఖీ

మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేశ్ కుమార్, ఎస్సై సుధాకర్ సిబ్బందితో భూపాలపల్లి రూరల్ ప్రాంతంలోని పంచపంపుల గ్రామంలో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. అనుమానితులు గ్రామానికి వస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

బోరు మోటర్ దొంగతనానికి యత్నం

కన్నాయిగూడెం, జూలై 30 : మండలంలోని బుట్టాయిగూడెం పంట చేలల్లో ఉన్న బోర్ మోటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి విఫల యత్నం చేశారు. మంగళవారం చేను దగ్గరకు వెళ్లిన రైతు సునార్కాని సూర్యారావు బోరు మోటర్ సెక్షన్ పైపును తెంపి ఉండటాన్ని గమనించి గ్రామస్తులకు చెప్పాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

మంగపేట జూలై 30 : ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి, ఆ రోజు సెలవుగా ప్రకటించాలని ఆదివాసీ సేన ములుగు డివిజన్ అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో పంచాయతీకి అనుసంధానంగా ఉన్న 29 ప్రభుత్వ శాఖలు పెసా గ్రామసభ తీర్మానంతో పనిచేసేలా జీవో విడుదల చేయాలన్నారు. ఐటీడీఏ పరిధిలో గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి నేడు చలో హైదరాబాద్

డీఈవో రాజేందర్‌కు వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భూపాలపల్లి రూరల్, జూలై 30 : మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆ పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు కొరిమి సుగుణ పిలుపునిచ్చారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికి జిల్లాలోని వంట కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. జీ మల్లక్క, ఏ సుగుణ, వరలక్ష్మి, స్వర్ణలత, రాజేశ్వరి, మనమ్మ, రజిత పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

ఏటూరునాగారం/మంగపేట/వెంకటాపురం(నూగూరు)/కాటారం, జూలై 30 : పలు గ్రామాల్లో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఏటూరునాగారం మండలంలోని మల్యాల, కొండాయి గ్రామాల్లో 65 మందికి పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ తెలిపారు. వైద్య శిబిరంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్‌రావు, ఏఎన్ఎం సమ్మక్కలు పాల్గొన్నారు. మంగపేట మండలంలోని రమణక్కపేటలో మంత్రి సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఎస్సై టీవీఎస్ సూరి ప్రారంభించారు. వైద్య నిపుణులు శ్రీకాంత్‌రెడ్డి, యమున, అన్వేశ్ బృందం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ శివప్రసాద్, డైరెక్టర్లు కే బాలకృష్ణ, సునీతా రామారావు, ఇస్పార్ ఖాన్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ నాగేం ద్రబాబు, సాంబశివరావు, ఇందారపు లక్ష్మణ్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలంలోని సుడిబాక, ఉప్పేడు, వీరాపురం, చిరుతపల్లి గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యులు పరీక్షలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు సోహల్, వినయ్, ఆశీష్, స్నేహ, వైద్య సిబ్బంది జ్యోతి, మనోహర్, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కాటారం మండలంలోని బొప్పారంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జ్వర నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డా.తిరుపతిరెడ్డి, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవే ముఖ్యం

కేసీఆర్ మాటలకు ఆకర్షితుడైన యువకుడు

సోమనపల్లిలో పిచ్చి మొక్కలను తొలగింపజేస్తున్న మాజీ సర్పంచ్ మహేశ్

టేకుమట్ల, జూలై 30 : ప్రజా సేవ చేయడానికి పదవే ఉండాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత మాటలకు ఓ యువకుడు ఆకర్షితుడయ్యాడు. గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో తనవంతుగా కృషి చేస్తున్నాడు.. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని సోమనపల్లి– సుబ్బక్కపల్లి గ్రామాల మధ్య రోడ్డు ధ్వంసం కావడంతో పాటు, రోడ్డుకి ఇరువైపుల పిచ్చి చెట్లు, ముళ్ల పొదలు పెరగడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తాజా మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేశ్ యాదవ్‌కు తెలిసింది. వెంటనే మంగళవారం జేసీబీ సాయంతో తొలగించి, రోడ్డుపై పడిన గుంతల్లో మొరం పోయించి చదును చేయించాడు. ఈ సందర్భంగా మహేశ్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల మాజీ సీఎం కేసీఆర్‌ని కలిసినప్పుడు ప్రజా సేవ అనేది పదవుల కోసం కాదు, ప్రజల మదిలో తరతరాలు నిలిచిపోయేలా చేయాలని చెప్పిన మాటలను తాను ఆదర్శంగా తీసుకున్నానన్నారు. తనకు చేతనైన సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే తమ గ్రామం నూతన జీపీగా ఏర్పడిందని, రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి చేసినట్లే తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేశానని, భవిష్యత్‌లో కూడా చేస్తానని తెలిపారు.

నాగారంలో అధికారుల పర్యటన

- నీటి నిల్వల్లో ఆయిల్‌బాల్స్ వేసిన వైద్య సిబ్బంది
- 'నమస్తే' కథనానికి స్పందన

ఇంటింటీ సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు, జూలై 30 : మండలంలోని నాగారం లో మంగళవారం అధికారులు పర్యటించారు. 'ఇండ్ల మధ్యలో మురుగు నీటి నిల్వలు' కథనానికి స్పందించిన ఎంపీడీవో విజయ కార్యదర్శి చాట్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణతో కలిసి శివాలయం వీధిలోని మురుగు కాలవలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. నీటి నిల్వలతో దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడుతున్నట్లు వారు వివరించారు. వెంటనే మట్టితో గుంతలను పూడ్చనున్నట్లు తెలిపారు. వైద్యాధికారి కొమురం మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పరిసరాలను పరిశీలించి నిల్వ నీటిని పారబోయించారు. దోమలు వ్యాప్తి చెందకుండ మురుగు కాలవల్లో ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత : ఎంపీడీవో

గోవిందరావుపేట, జూలై 30 : మొక్కలు నాటి వాటిని పెంచడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో జీ జవహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పస్రా రేంజ్ అధికారి మాధవి సీతల్ ఆధ్వర్యంలో మోడల్ పాఠశాలో ఏర్పాటు చేసిన వన మహోత్సవానికి ఎంపీడీవో హాజరై మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇండ్ల వద్ద మొక్క నాటడంతో పాటు తల్లిదండ్రులతో నాటించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శోభన్, ఎఫ్ఎస్‌వోలు సుజాత, వేణుగోపాల్, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ నిజాముద్దీన్, ఎఫ్ఎస్‌వో సుజాత, ఎఫ్‌డీవోలు దీప్‌లాల్, అర్జున్, చల్వాయి సెక్రటరీ భారతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వన మహోత్సవం

గోవిందరావుపేట : మొక్క నాటి నీరు పోస్తున్న ఎంపీడీవో జవహర్‌రెడ్డి, అటవీ శాఖ అధికారులు

మంగపేట, జూలై 30 : మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక, రాజపేట ప్రాథమిక పాఠశాలల్లో అటవీ రేంజ్ అధికారి షకీల్‌పాషా ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవార వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో మొక్కలు నాటారు. అనంతరం రేంజ్ అధికారి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఆర్‌వోలు అశోక్‌కుమార్, కోటేశ్వర్‌రావు, రషీద్, సెక్షన్ అధికారి హన్నా, ఆయా బీట్ అధికారులు, ఉపాధ్యాయులు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

పరిపాలనకు కలెక్టరేట్ తలమానికం

ఫైల్స్ పెండింగ్ ఉంచొద్దు ■ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 30 : పరిపాలనకు కలెక్టరేట్ తలమానికమని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. మంగళవారం కార్యాలయ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ ఫైలింగ్‌లో నమోదు చేయాలని, సిబ్బంది తక్కువగా ఉన్న సెక్షన్లలో నియమించాలని తెలిపారు. ఇన్, అవుట్ వార్డు దరఖాస్తులు రిజిస్టర్‌లో నమోదు చేస్తూ సంబంధిత శాఖల అధికారులకు పంపాలన్నారు. తప్పని సరిగా అందజేసిన లేఖలకు సంతకం తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఐడీవోసీ కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచాలని, ఇందుకోసం నియమ